# GOVERNMENT DEGREE COLLEGE

NARASANNAPETA - SRIKAKULAM DIST- 532421

(Affiliated to Dr.B.R.Ambedkar University,Etcherla -Srikakulam Dist.)

Accredited with NAAC - "B" Grade

## Awareness Programme on Road Safety

## 30.01.2026
















# Paper Clippings

## అప్రమత్తతతో ప్రమాదాల నివారణ



ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి, అధికారులు

నరసన్నపేట, న్యూస్‌టుడే: వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి ప్రమాదాలను నివారించాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంవీఐ సంజీవ రావు, నరసన్నపేట ఆసుపత్రి డెంటల్ సర్జన్ బి.రమేష్ నాయుడు, కళాశాల ప్రిన్సిపల్ లత, ఎస్ఐ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్‌తో డ్రైవింగ్ ప్రమాదకరం: బగ్గు

**నరసన్నపేట, జనవరి 30(వార్త):** నేటి సమాజంలో వాహనాలపై ప్రయాణిస్తూ సెల్‌ఫోన్ మాట్లాడటం అత్యంత ప్రమాదకరమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హెచ్చరించారు. శుక్రవారం నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏదు రహదారులపై ఎక్కడ చూసినా సెల్‌ఫోన్‌ను మెడ కింద ఉంచుకొని బైక్‌పై ప్రయాణించడం సాధారణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి నిర్లక్ష్యపు అలవాట్లు ప్రమాదాలకు దారితీస్తాయని, వెంటనే ఈ విధానాన్ని నిలిపివేయాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని, చిన్నపాటి అప్రమత్తతే పెద్ద ప్రమాదాలను నివారించగలదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## మీ 24 న్యూస్ | నరసన్నపేట

మండల వార్త

### నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు



**మీ24న్యూస్, జనవరి - 30** నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జిల్లా మానవ హక్కుల కౌన్సిల్, రోడ్డు రవాణా విభాగం ఆధ్వర్యంలో రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొని మాట్లాడుతూ, రహదారి భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. యువత ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని ఆయన సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. లత మాట్లాడుతూ, రహదారి భద్రతపై అవగాహన ప్రతి విద్యార్థికి అవసరమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని ఆమె అన్నారు. అనంతరం ఆర్‌టీఓ ఇన్స్పెక్టర్ డా. సంజీవరావు మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాల్సిన అవసరాన్ని వివరించారు. జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ అధ్యక్షులు డా. కె. చిన్నవాడు, రమేష్ నాయుడు, స్థానిక పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ గణేష్ మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలు, ప్రమాదాల నివారణపై విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించి సదస్సును విజయవంతం చేశారు.

వేగవంతమైన **నరసన్నపేట మండల వార్తల** కోసం డౌన్లోడ్ **మీ24న్యూస్(Mee24News)** యాప్

సూర్య
www.suryaa.com
31 Jan 2026 - Page 15

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతా అవగాహన సదస్సు...



నరసన్నపేట జనవరి 30 మేజర్ న్యూస్: నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానవ హక్కుల కమిషన్, రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ విభాగం సంయుక్తంగా రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా రహదారి భద్రతపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రత పై అందరికీ అవగాహన ఉండాలని, మరికొందరికి అవగాహన కల్పించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వల్ల సురక్షిత ప్రయాణానికి, ప్రాణ రక్షణకు అవకాశం ఏర్పడుతుందని, చరవాణి ఉపయోగించి ప్రయాణం చేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని అన్నారు. మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ డాక్టర్ సంజీవరావు మాట్లాడుతూ భద్రత గల ప్రయాణం కుటుంబానికి భరోసా ఇస్తుందని, రోడ్లపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా భద్రతా నియమాలు పాటించాలని, అవగాహనతో ముందుకు సాగాలని, ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు జరిగితే తక్షణమే బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. నరసన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ బి. గణేష్ మాట్లాడుతూ నిర్లక్ష్యాలకు నిండు ప్రాణాలు బలి కాకూడదని, వేగం ముఖ్యం కాదని, సురక్షిత ప్రయాణానికి అందరూ సహకరించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అధ్యక్ష ఉపన్యాసం చేసిన ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత మాట్లాడుతూ దేశంలో నిరంతరము 18 శాతం ప్రజలు ప్రయాణాలు సాగిస్తూ ఉన్నారని, పాదచారులు, ద్విచక్ర, త్రిచక్ర వాహనదారులు, ఇతర వాహన చోదకులు, మానసిక శారీరక ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే ప్రయాణాలు చేయాలని, రేస్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్, చరవాణిని ఉపయోగించి వాహనాన్ని నడపడం చేయకూడదని అన్నారు. జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ చిన్నారావు మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు ఉపయోగించేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. తమ కౌన్సిల్ ఉచితంగా మానవ హక్కులపై న్యాయపోరాటం చేయడం, బాధితులను రక్షించడం, రాజీ మార్గం సూచించటం, స్వచ్ఛందంగా నిర్వహిస్తామన్నారు. అనంతరము రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

3 శనివారం 31 జనవరి 2026

## నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలి కాకూడదు : ఎస్ఐ



[illegible]